

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# ప్రగతికి ప్రత్యేక కార్యచరణ..

- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- 99 రోజుల కార్యాచరణతో ముందుకు సాగాలి
- 10 థీమ్స్ బాగున్నాయి..
- మాది ఫ్రెండ్లీ ప్రభుత్వం : రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్లతో సమీక్ష




వేదికపై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో పాటు ఎమ్మెల్యేలు, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు



రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు స్వాగతం పలుకుతూ మొక్కను అందజేస్తున్న ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 6 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు తగిన కార్యాచరణను రూపొందించుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి/ఉమ్మడి పాలమూరు జిల్లా ఇంచార్జీ మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల కార్యక్రమంలో సూచించిన 10 థీమ్స్ చాలా బాగున్నాయని మంత్రి కితాబునిచ్చారు. 99 రోజుల కార్యక్రమాన్ని ఒక ఛాలెంజ్‌గా తీసుకోవాలనీ ఆయన సూచించారు. గ్రామ సభల్లో తాగునీటి సమస్యను ప్రజలు ప్రస్తావించే అవకాశం ఉందని, తాగునీటి సమస్యను ముందస్తుగా పరిష్కరించేందుకు అధికారులు దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. మహబూబ్ నగర్ జిల్లా సమీకృత భవన సముదాయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై జిల్లా ఇంచార్జీ మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ..మూడో విడత నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో భాగంగా ఈ నెల 12న జరిగే ప్రజా ప్రతినిధుల శిక్షణ చాలా ముఖ్యం అన్నారు. కమ్యూనికేషన్ గ్యాప్ ఉండొద్దని చెప్పారు. ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వం అని మంత్రి పేర్కొన్నారు. గ్రామ సభల్లో ఎక్కువ ఏ ఏ దరఖాస్తులు వస్తాయో అధికారులు అంచనా వేయాలన్నారు. ఈ రెండున్నర ప్రభుత్వ హయంలో గ్రామాల్లో ప్రభుత్వ పథకాల లబ్ధి పొందిన వారి వివరాలను గ్రామ సభల్లో వెల్లడించాలని ఆయన తెలిపారు.




లబ్ధిదారుల జాబితా, నోడల్ అధికారుల జాబితా , దరఖాస్తుల వివరాల ను అధికారులు మంత్రులు, ఎమ్మెల్యేలకు ఇవ్వాలని ఆయ న స్పష్టం చేశారు. గ్రామాల్లో పెండింగ్ పనులు ఏం ఉన్నా యో కనీస సమాచారం ఉండాలన్నారు. పూర్తి సమాచారా న్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తాం అన్నారు. 46 లక్షల మంది మహిళల కు హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. మహిళల పాత్ర ఎం తో కీలకమని, ఏ రాష్ట్రంలో ఇవ్వని పథకాలు మన రాష్ట్రం లో ఇస్తున్నాం అని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఎక్కువ శాతం మహిళలను భాగస్వాముల ను చేయాలని మంత్రి ఆదేశించారు. ఆరోగ్యశాఖ తనదేనని, ఒక రోజంతా శాఖపై సమీక్ష చేస్తా అని ఆయన చెప్పారు. ఐదు జిల్లాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఒక్కో రోజు తాను పాల్గొంటానని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు ఉన్నాయని, 99 రోజుల కార్యక్రమానికి అనుగుణంగా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని మంత్రి సూచించారు. ముఖ్యమంత్రి కూడా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉందని ఆయన తెలిపారు. 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో నోడల్ అధికారులు ముఖ్య భూమిక పోషించాలన్నారు. 15 రోజులకోసారి ఒక థీమ్‌పై సమీక్ష చేస్తానని మంత్రి స్పష్టం చేశారు. అటవీ పోడు భూముల సమస్య పరిష్కారానికి రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, అటవీ భూముల సమస్య ఒక్క పాలమూరు జిల్లాలోనే కాదు రాష్ట్రమంతట నెలకొందని ఆయన తెలిపారు. ఆస్పత్రుల అభివృద్ధి కమిటీల సమావేశాలు నిర్వహించేలా చూస్తామన్నారు.

**సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి మాట్లాడుతూ..**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజులు నిర్వహించనున్నట్లు ,మొదటి రోజు నుండి చివరి వరకు అదే ఉత్సాహంతో కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. 99 రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించటం ఇదే మొదటిసారి అనిజిల్లా కలెక్టర్లు, అధికారులు చొరవ తీసుకొని కార్యక్రమంను విజయవంతం చేయాలని అన్నారు. గ్రామ సభల్లో ప్రజలు దరఖాస్తులు సమర్పిస్తే నిరాకరించకుండా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం పెన్షన్ లపై త్వరలో నిర్ణయం తీసుకోనుందని తెలిపారు. రాష్ట్రంలో 46 లక్షల మంది మహిళల హెల్త్ ప్రొఫైల్ కార్యక్రమం చేపడుతున్నదని తెలిపారు. మహిళలను, ప్రజలను భాగస్వామ్యులు చేసి కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. వేసవిలో తాగునీటి సమస్య, తొలకరిలో మొక్కలు నాటే ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించాలన్నారు. రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవడంపై రైతులకు అవగాహన కలిగించాలన్నారు.

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ..**



గత పది సంవత్సరాలు ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా పాలన సాగిందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలను మరింత సమర్థంగా అమలు చేయవచ్చని అన్నారు. ఉమ్మడి జిల్లాలో 20 మున్సిపాలిటీలు ఉన్నందున రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం అమలు చేసిన మిషన్ భగీరథ పథకంలో నాణ్యతా లోపాలు ఉన్నాయని, వాటి వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సమస్యలు తలెత్తిన తరువాత స్పందించడం కాకుండా ముందుగానే నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులు–ఉపాధ్యాయుల నిష్పత్తిని పరిశీలించి, ఉపాధ్యాయుల కొరత ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు సూచించారు. అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సంక్షేమ పథకాల అమలులో అధికారులు పూర్తి బాధ్యతతో పనిచేయాలని స్పష్టం చేశారు.

**దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ..**




గత రెండు సంవత్సరాల్లో ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసేందుకు ఈకార్యక్రమం మంచి అవకాశమని ఆయన అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో ఉన్న ప్రతి అంశానికి సంబంధించి సరైన ప్రచారం నిర్వహించి, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజా పాలన ప్రగతి నివేదికలో పేర్కొన్న పది థీములు మంచి అంశాలే అని ఆయన తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు విషయంలో జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజా ప్రతినిధులతో సంప్రదింపులు జరిపితే కార్యక్రమాల అమలు మరింత సమర్థవంతంగా జరుగుతుందన్నారు. ఈ నెల 12వ తేదీన నూతనంగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లకు నిర్వహించే ఒకరోజు శిక్షణ కార్యక్రమం మంచి కార్యక్రమమని ఆయన తెలిపారు. ఈ శిక్షణ ద్వారా ప్రజాప్రతినిధులకు పరిపాలనా విధానాలపై సరైన అవగాహన కలిగి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సహాయపడుతుందని పేర్కొన్నారు. మార్చి 6 నుంచి 15 వరకు నిర్వహించే స్వచ్ఛత కార్యక్రమాల్లో సంబంధిత ప్రజాప్రతినిధులను తప్పనిసరిగా ఆహ్వానించి భాగస్వామ్యం కల్పించాలని అధికారులను కోరారు. అలాగే ఏప్రిల్ 2న నిర్వహించే గ్రామ సభల ద్వారా ప్రభుత్వపథకాల ద్వారా ఎంతమంది లబ్ధి పొందారు, గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్నపనులు, ప్రజల సమస్యలు వంటి అంశాలు స్పష్టంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఏ పథకం అమలు చేసినా అది ఎమ్మెల్యేల అవగాహనతోనే అమలు చేయాలని, తద్వారా తమ సూచనలు ఇవ్వడం, అవసరమైతే ప్రజల అభిప్రాయాల ఆధారంగా సవరణలు చేయడం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే సీజీజీ మొబైల్ యాప్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. ప్రజాపాలన– ప్రగతి నివేదికను ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా సరైన సమాచారంతో అమలు చేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

**వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ...**



గ్రామాల్లో ఆరోగ్యం, పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరచడంలో 99రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఎంతో మంచి కార్యక్రమమని పేర్కొన్నారు. అయితే గ్రామాల్లో కొన్ని చిన్న సమస్యలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కొన్ని ఇళ్లు ఎల్2, ఎల్3 రిజెక్షన్ల కారణంగా నిలిచిపోయి పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు నిర్మించుకునేలా అధికారులు ఈ అంశాన్ని సమీక్షించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. రోడ్డు భద్రత విషయాన్ని ప్రస్తావిస్తూ ఆటోరిక్షాల్లో అధికంగా ప్రయాణికులను ఎక్కించడంవల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. అందువల్ల ఆర్టీఏ అధికారులు ఆటోరిక్షాలపై ప్రత్యేకంగా నిఘా ఉంచి ఓవర్ లోడింగ్‌ను నివారించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంకా కొన్ని ప్రాంతాల్లో రోడ్లు, కాలువల నిర్మాణ పనులు చిన్న చిన్న అడవి భూభాగాలు అడ్డుగా రావడం వల్ల అటవీ శాఖ అనుమతులు ఇవ్వకపోవడంతో నిలిచిపోయాయని తెలిపారు. దీని కారణంగా వనపర్తి జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు సాగునీరు అందకుండా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి అటవీ మరియు రెవెన్యూ శాఖ అధికారులు కలిసి సంయుక్త సర్వే నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహని కోరారు. అలా చేస్తే ప్రభుత్వ అభివృద్ధి పనులు వేగంగా అమలు అవుతాయని ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు.

**సమావేశంలో ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ..**



గ్రామాల్లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి అధికారులు చురుకుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధరణి పోర్టల్‌కు సంబంధించిన కొన్ని భూ సమస్యలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక –మిగతా4లో..

# భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీ

**పాత కొత్త తేడా లేకుండా కమిటీల ఏర్పాటు**

**కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి**

**విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి, డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డిలు**




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షులు

**వనపర్తి ప్రతినిధి ,మార్చి 6 ప్రభాతవార్త:** భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీ ని చేసేంతవరకు విశ్రమించకూడదని, ప్రతి ఒక్కరం సంఘటితంగా పనిచేసి క్షేత్రస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ నెల 9వ తేదీ నుంచి 16 వ తేదీ వరకు బూత్ స్థాయి కమిటీ, వార్డ్ కమిటీ, గ్రామ కమిటీ, మండల కమిటీ, పట్టణ కమిటీల ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గతంలో మాదిరి కాకుండా ప్రస్తుతం బూతు అధ్యక్షుడిని కూడా నియమిస్తుందన్నారు. ఓటు హక్కు ఉన్న బూతులోనే అక్కడి నాయకుడు బూతు అధ్యక్షుడిగా వ్యవహరిస్తాడని ఉదాహరణకు వనపర్తి ఎమ్మెల్యే కి మంగంపల్లిలో ఓటు హక్కు ఉందని ఓటు హక్కు ఉన్న బూత్ కి ఎమ్మెల్యే బూత్ అధ్యక్షుడిగా ఉంటారని వారు తెలిపారు. వీటితోపాటు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విభాగాలను సైతం ఏర్పాటు చేస్తారని, అలాగే (యన్ యస్ యు ఐ ) సంఘాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ మహిళా విభాగం కూడా ఎన్నుకోబడుతుందని ఎవరైతే ఉత్సాహంగా పని చేసేందుకు ముందుకు వచ్చిన మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. క్షేత్రస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ పూర్తి సంసిద్ధంగా ఉందని పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తుందని ఎవరు కూడా నిరాశ చెందకుండా పార్టీ కోసం పని చేయాలని వారు సూచించారు. ఈ సమావేశంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులతో కలిసి శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వనపర్తి జిల్లా మహిళా డిగ్రీ కళాశాలలో చేపట్టిన సమాధానం కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి కళాశాల ఆవరణము చీపురుతో చీపురులతో శుభ్రం చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు వారు విద్యను అభ్యసించే విద్యాలయాన్ని పరిశుభ్రతగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశాలలో శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొని పలు అంశాలను ప్రస్తావించారు. అటవీ శాఖకు సంబంధించిన చిన్న సమస్యల పైన అధికారులు ప్రత్యేక దృష్టి సారించకపోవడంతో అవి ఏళ్ల తరబడిగా అపరిష్కృతంగానే ఉంటున్నాయని ఆయన మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా హాస్పిటల్స్ లో అత్యవసర వైద్య సేవల కోసం వచ్చే వారిని హైదరాబాద్ సిఫారసు చేస్తున్నారని ఆస్పత్రులలో కావలసిన అన్ని సదుపాయాల ఏర్పాటు కోసం మంత్రి దృష్టి సారించారని ఆయన కోరారు. సమృద్ధిగా యూరియా ఉన్న చిన్న చిన్న సమస్యలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆన్లైన్ బుకింగ్ లాంటి వాటిపై వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి సారించేలా – మిగతా2లో..



ఆర్వో వాటర్ ప్లాంట్‌ను, హైమాస్ట్ విద్యుత్ దీపాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

## ఉత్తమ ఫలితాలు సాధించాలి

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లు అందజేత**

**పాల్గొన్న మేయర్, డిప్యూటీ మేయర్**

**మహబూబ్‌నగర్, మార్చి 6 ప్రభాతవార్త :** జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే ఇప్పటి నుంచే స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేయాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పదవతరగతి విద్యార్థులకు సూచించారు. మహబూబ్ నగర్ నగరం పరిధిలోని ఎదిరలో ఉన్న మహాత్మా జ్యోతిబా ఫూలే గురుకుల పాఠశాలలో –మిగతా3లో..



విద్యార్థులకు గణితం బోధిస్తున్న జిల్లా కలెక్టర్

## ఉపాధ్యాయుడిగా జిల్లా కలెక్టర్

**ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**

**పదో తరగతి విద్యార్థులకు గణితం పైథాగరస్ సిద్ధాంతంపై మెలకువలు బోధించిన కలెక్టర్**

**వనపర్తి, మార్చి 6 ప్రభాతవార్త:** తెలంగాణ గురుకులాల్లో సీటు కొరకు పోటీ అధికంగా ఉందని, అటువంటి అవకాశం సాధించిన విద్యార్థులు బాగా చదువుకొని పదో తరగతి బోర్డు పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కొత్తకోట పట్టణ కేంద్రంలో ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగదిని పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు వండే ఆహారాన్ని తప్పనిసరిగా గ్యాస్ స్టౌవ్ పై మాత్రమే వండాలని సిబ్బందికి – మిగతా2లో..

## మా గ్రామం నుంచి ఇసుకను తరలించొద్దు

**గ్రామపంచాయతీ ముందు గ్రామస్తుల బైఠాయింపు , తహసిల్దార్‌కు వినతి పత్రం**

**చిన్న చింతకుంట, మార్చి 6 ప్రభాతవార్త :** మా గ్రామం నుంచి ఇసుకన తరలిస్తే భూగర్భ జలాలు అడుగంటి జీవన ధారను కోల్పోతామని గ్రామస్తులు శుక్రవారం గ్రామపంచాయతీ ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని కురుమూర్తి గ్రామ సమీపంలో గల ఊక చెట్టు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలింపుపై గ్రామస్తులు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు బైఠాయింపు చేపట్టారు. మా గ్రామ సమీపంలోని వాగు నుంచి ఇతరర – మిగతా2లో..




గ్రామ పంచాయతీ ఎదుట గ్రామస్తుల బైఠాయింపు

## ప్రైవేటు వ్యక్తుల చెర నుండి ప్రభుత్వ భూమిని విడిపించండి



కబ్జా చేసి ఇల్లు కంచె వేసి ఆక్రమించుకున్న స్థలం

**మంత్రికి అధికారులకు మొరపెట్టుకుంటున్న గ్రామస్తులు.**

**అన్యాక్రాంతమైన భూమిపై రాజకీయాలు వద్దు**



721 సర్వే నెంబర్ గల మ్యాప్

**వీపనగండ్ల మార్చి 6,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమి గత 20 25 సంవత్సరాల నుండి ప్రైవేట్ వ్యక్తుల ధారధత్వంలో భూ కబ్జాలు చేసి వాటిని వారి ఆధీనంలో ఇండ్లు ఖాళీ స్థలాలు వేసుకొని ఉన్నారని అట్టి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రైవేటు వ్యక్తుల చర నుండి విడిపించాలని ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కు కలెక్టర్‌కు వీపనగండ్ల గ్రామస్తులు మొరపెట్టుకుంటున్నారు. 721 సర్వే నెంబర్లు 16 ఎకరాల 20 గుంటల భూమిని గత 40 సంవత్సరాల కిందట మండలాలు ఏర్పాటున మొదటిలో గ్రామస్తులు దొడ్లు, కల్లాలు వేసుకొని ఉన్న సొంత భూములను ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. ఈ భూమి పరం పోగు ప్రభుత్వ భూమి కావడంతో అప్పట్లో ప్రభుత్వం కోరిన వెంటనే అనేకమంది రైతులు ప్రభుత్వానికి అప్పజెప్పడం జరిగింది. ఈ 16 ఎకరాల 20 గుంటలలో ప్రభుత్వానికి సంబంధించి ఎంపీడీవో ఎమ్మార్వో అగ్రికల్చర్ పోలీస్ స్టేషన్ తదితర ప్రభుత్వ కార్యాలయాలు నెలకొల్పగా మిగతా దాదాపు నాలుగు ఎకరాలకు పైన భూమిని 52 మంది వ్యక్తులు భూమిని ఆకుపై చేసుకొని కొందరు ఇండ్ల నిర్మాణం చేసుకోగా మరికొందరు దొడ్లు పెట్టుకొని తమదే ఈ భూమి అని ప్రభుత్వం చెప్పిన రెవెన్యూ అధికారులు చెప్పిన విడిచిపెట్టడం లేదు అని గ్రామస్తులు అంటున్నారు. అయితే ఈ భూమిలో ఇటీవల మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి కలెక్టర్ రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకుపోవడంతో అధికారులు దీనిపై సీరియస్ గా వ్యవహరించి సగణముని వెంకటస్వామి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 721 సర్వే నెంబర్లు 16 ఎకరాల ఇరవై గుంటల భూమిని మొత్తం సర్వే చేయించడం జరిగింది ఇందులో 52 మంది అక్రమంగా ఉన్నారని తేల్చారు వారికి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ భూ ఆక్రమణ చట్టం1905 సెక్షన్ 7 క్రింద నోటీస్ స్టాండింగ్ ఆర్డర్ నెంబర్ 26 ప్రకారంగా ఫైల్ నెంబర్ 112 /2026 నోటీసులు క్రింద ప్రకారం మొదటి రెండవ నోటీసు కూడా ఇవ్వడం జరిగింది. దానికి ఎవరు కూడా స్పందించకపోవడం వల్ల మండల స్థాయి అధికారులు జిల్లా స్థాయి అధికారులకు మంత్రి – మిగతా2లో..

## మిషన్ భగీరథ పైప్ లైన్ పనులకు శ్రీకారం

**ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు**

**పాల్గొన్న స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని**



మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు

**మక్తల్ టౌన్, మార్చి 6 ప్రభాతవార్త :** మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డులో మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు ప్రారంభించారు. నగరాభివృద్ధి నిధులలో భాగంగా రూ.15లక్షల నిధులతో 900 మీటర్ల మేర మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను ప్రారంభించినట్లు స్థానిక కౌన్సిలర్ అల్కూరి పావని అన్నారు. దీంతోపాటు దాదాపు కోటి రూపాయల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో పనులు ప్రారంభించామని మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో త్వరలోనే 16వ వార్డులో మరిన్ని అభివృద్ధి పనులకు చర్యలు చేపడతామని మున్సిపల్ చైర్‌పర్సన్ వాకిటిమానస హనుమంతు అన్నారు. కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు కలాల్ శ్రీవిద్య నిరంజన్ గౌడ్, సరిత గోవిందరావు, రహీం పటేల్, వెంకటేశ్వర్లు, మహేష్, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్‌కుమార్, నాయకులు అమర్‌రెడ్డి, నీలప్ప, కట్టా సురేష్ గుప్తా, వల్లంపల్లి లక్ష్మణ్, మార్కెట్ డైరెక్టర్లు శాలంబిన్ ఉమర్, ఫయాజ్, నేతలు అస్మోద్దీన్, అస్మోద్దీన్, శంకర్ ,వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల యాక్షన్ ప్లాన్‌కు శ్రీకారం



పేరుకుపోయిన చెత్త చెందారని తొలగిస్తున్న దృశ్యం

**ఉప్పునుంతల, మార్చి 6 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల యాక్షన్ ప్లాన్ ఉప్పునుంతలలో శ్రీకారం చుట్టారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామపంచాయతీ పరిధిలోని గట్టు కాడిపల్లిలో పారిశుద్ధ్య పనులు గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు ప్రారంభించారు. గట్టు కాడి పల్లి గ్రామంలో డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని స్వయానా గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు కార్మికులతో పాటు పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నమయ్యారు. అదేవిధంగా ఉన్న ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం పట్ల ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతోపాటు సర్పంచ్ సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు చింత గాళ్ళ శ్రీనివాసులు తో పాటు శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ బొల్లె లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, వార్డు కుందేటి లక్ష్మయ్య, గ్రామపంచాయతీ కార్మికులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీ



శ్రమదానం చేస్తున్న ఎమ్మెల్యే మెగా రెడ్డి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి బేస్మెట్‌లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో పూర్తిస్థాయి అవగాహన లేదని లబ్ధిదారులకు అందుకు సంబంధించిన అవగాహన కల్పించేలా చూడాలని ఆయన సూచించారు. వ్యవసాయానికి సంబంధించి విద్యుత్ సరఫరాలో కొన్ని ప్రాంతాల్లో ఒకలాగా మరికొన్ని ప్రాంతాల్లో ఇంకోలా ఉందని అలాంటి సమస్య లేకుండా సంబంధిత అధికారులు పరిష్కరించాలన్నారు. ప్రజా రవాణాలకు సంబంధించి ఆటోలలో ఇతరత్రా రవాణా వాహనాలలో ఎక్కువమందిని కూర్చోబెట్టడం వల్ల ప్రమాదాలు జరిగిన సమయంలో ఎక్కువమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆర్టీఓ అధికారులు దృష్టి సారించి ప్రమాదాల నివారణ పై చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో అభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.

## ప్రైవేటు వ్యక్తుల చెర నుండి ప్రభుత్వ భూమిని విడిపించండి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ఆదేశాలకు చర్యలు తీసుకోవడానికి వేచి చూస్తున్నారు అయితే ఇందులో ప్రధానంగా రాజకీయాలు మొదలు కావడంతో అధికార పార్టీ ఆదేశాల కోసం అధికారులు వేచి చూస్తున్నారు. అయితే కొంతమంది గ్రామస్తులు అన్యాక్రాంతమైనటువంటి భూములు వదిలించకపోతే భూమిలేని ఇంటి స్థలాలు లేని పేదలు కూడా ఇంటి జాగల కోసం గుడిసెలు వేసుకోవడానికి తయారు అవుతున్నారు. కాబట్టి ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని గ్రామస్తులు మంత్రి జూపల్లి కృష్ణారావును కలెక్టర్ రెవెన్యూ అధికారులను కోరుతున్నారు. తహసిల్దార్ వివరణ. 721 సర్వేనెంబర్ లో 16 ఎకరాల 20 గుంటలు భూమి నీ సర్వే చేయించడం జరిగిందని అన్యాక్రాంతానిక అయినటువంటి భూమి ఏదైతే ఉందో కబ్జాలు చేసినటువంటి వ్యక్తులకు 52 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందని తాసిల్దార్ వరలక్ష్మి ్మ తెలియజేశారు. అది ప్రాసెస్లో ఉందని ఆమె తెలిపారు.

## మా గ్రామం నుంచి ఇసుకను తరలించొద్దు



జెసిబితో ఇసుకను తరలింపు చేస్తున్న దృశ్యం

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ప్రాంతాలకు ఇసుక తరలింపు చేయడం వల్ల భూగర్భ జలాలు అడగంటి వ్యవసాయానికి, త్రాగునీటికి ఇబ్బందులు వస్తాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని కొందరు గ్రామపంచాయతీ తీర్మానం లేకుండానే ఇతర ప్రాంతాలకు ఇసుక తరలింపు చేయడం సరికాదని వెంటనే ఇసుకను తరలింపును ఆపివేయాలని గ్రామస్తులు ముక్తకంఠంతో వ్యతిరేకించారు. దీంతో ఇరు వర్గాల మధ్య కొద్దిపాటి వాదనలు కొనసాగాయి. ప్రస్తుతం వేసవికాలం కావడంతో ఇసుక తరలింపుతో రాబోయే రోజుల్లో మంచినీటి కష్టాలు తలెత్తుతాయని గ్రామస్తులు గుర్తు చేశారు. మా గ్రామం నుంచి ఇసుక తరలింపును ఆపివేయాలని మండల తహసిల్దార్ ఎల్లన్నకు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు.

## ఉపాధ్యాయుడిగా జిల్లా కలెక్టర్



హాస్టల్లో వంటగదిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. ఆహారం విద్యార్థులకు వడ్డించే ముందు సూపర్‌వైజర్ తప్పనిసరిగా రుచి చూసిన తర్వాతనే అందించాలని ఆదేశించారు. అనంతరం ఆహార పదార్థాల నిల్వ గదిని పరిశీలించి, మెస్ కమిటీ పనిచేస్తుందా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్, పాఠశాలకు సరఫరా అయ్యే ఆహార పదార్థాలను దిగుమతి చేసినప్పుడు మెస్ కమిటీ విద్యార్థులు తప్పనిసరిగా సంతకం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్య నివేదికలను పరిశీలించి, ఆరోగ్యం పై సూచనలు చేశారు. తర్వాత పదో తరగతి విద్యార్థుల గదిని సందర్శించి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. రాబోయే బోర్డు పరీక్షల నేపథ్యంలో అందరూ కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో సీట్ల కోసం చాలా పోటీ డిమాండ్ ఉంటుందని, మీకు లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా పైథాగరస్ సిద్ధాంతాన్ని సులభమైన పద్ధతుల్లో ఎలా అర్థం చేసుకోవాలో విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులను ప్రశ్నలు అడిగి, సరైన సమాధానాలు చెప్పిన వారికి నోట్‌బుక్స్‌ను అందజేసి ప్రోత్సహించారు. డిఎంహెచ్ఓ డా. సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి డా. పరిమళ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్, ఎంఈఓ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికను

# విజయవంతం చేస్తాం : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల మార్చి 6, ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమాయత్తమైనట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. జిల్లా, మండల స్థాయిలో కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు ఇప్పటికే సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో భాగంగా మొద టి రోజు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వ హిస్తున్నామన్నారు. గ్రామ పంచాయితీ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు చేపట్టాల్సిన ఆయా కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహిం చేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించా మన్నారు. ప్రభుత్వం ఈ రెండేళ్లలో అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆయా థీమ్‌లకు సంబంధించి నోడల్ అధి కారులను నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చేపట్టే పనుల ఫోటోలు, ఇదివరకటి పరిస్థితి ఫోటోలు నోటీస్ చేయడం జరుగుతుందన్నారు. ఆయా శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులకు సం బంధించి ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులు పరిష్కరించా లని ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను, టీ షర్టులను అధికారులు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, మహబూబ్నగర్ శాసనసభ్యులు ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి, వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు వంశీకృష్ణ, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కోత్వాల్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి , ఆయా జిల్లాల కలెక్టర్లు కుష్బూ గుప్తా, బాదావత్ సంతోష్, ఆదర్శ సురభి, అదనపు కలెక్టర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, ఆయా జిల్లాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరో రోజుకు చేరిన విద్యుత్ మీటర్స్ కార్మికుల సమ్మె



కొనసాగుతున్నా ఏఈ ఆపరేషన్ విద్యుత్ మీటర్ల యొక్క ధర్నా

**మల్దకల్ మార్చి 6, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ మీటర్స్ యొక్క 6వ ఆరవ రోజు సమ్మె జోగులాంబ గద్వాల్ మల్దకల్ మండలంలోని ఏఈ ఆపరేషన్ విద్యుత్ మీటర్ల యొక్క ఆరవ రోజు ధర్నా కొనసాగుతుంది. తెలంగాణ విద్యుత్ మీటర్ రీడర్ ల యొక్క సమస్యలు ప్రభుత్వం ఇంకా తీసుకురాలేదు మీటర్ రీడర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వెంటనే పరిష్కరించాలని మీటర్ రీడర్స్ ధర్నాలు చేస్తున్నారు. తెలంగాణలో మొత్తం 2800 మంది మీటర్ రీడర్స్ కార్మికులు ఉన్నారు. వారికి ప్రభుత్వం నెలకు 2000 నెలకు 4000 వరకు జీతం వస్తుంది తెలంగాణలోని అత్యంత తక్కువ జీతం తీసుకుంటూ విద్యుత్ మీటర్స్ కార్మికులు మాత్రమే అంత తక్కువ జీతానికి పనిచేస్తున్నారు దయచేసి ప్రభుత్వం మీటర్స్ మా యొక్క సమస్యలు తొందరగా పరిష్కరించాలని ప్రభుత్వానికి విన్నపించుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో మల్దకల్ మండలం ఉపాధ్యక్షుడు మల్లం దొడ్డి వెంకటేష్ మాట్లాడడం జరిగింది. మరియు అధ్యక్షుడు మేకల సోంపల్లి వెంకటేష్ ముఖ్య కార్యదర్శి అశోక్ కార్యదర్శిలు ఎం శివ మల్దకల్ నరేష్ తిరుమలేష్ ఎనుముల ఆంజనేయులు వీరేష్ జయరాజ్ పరశురాముడు తిరుమలేష్ సమ్మెలో పాల్గొనడం జరిగింది.

## అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి

**మున్సిపల్ చైర్ పర్సన్, జింక సువర్ణ రవి యాదవ్**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమము

**అమరచింత మార్చి 6,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలు పాల్గొని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అమరచింత మున్సిపల్ చైర్ పర్సన్, జింక సువర్ణ రవి యాదవ్ కోరారు. శుక్రవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమరచింత బాలికల పాఠశాల ఆవరణలో విద్యార్థు లు అధికారులు పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అలాగే పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తూ బస్టాండులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు మున్సిపల్ చైర్ పర్సన్, అధికారులు, కౌన్సిలర్లు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో పట్టణంలో డ్రైనేజీలు సిసి రోడ్లు, నిర్మాణాలు చేపట్టబోతున్నామని ఆమె అన్నారు. అలాగే పట్టణంలో పరిశుభ్రత పాటించాలని ఆమె ప్రజలను కోరారు. మున్సిపల్ కమిషనర్ నూరాల్ అహ్మద్, తహసిల్దార్ రవికుమార్ యాదవ్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై, కౌన్సిలర్లు మాధవి, రాములు, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు మహేందర్రెడ్డి అరుణ్ కుమార్, రమేష్ ముదిరాజ్, జింక రవి యాదవ్, మార్కెట్ డైరెక్టర్లు కమలాకర్ గౌడ్, రవికాంత్, ఆశ వర్కర్లు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంట మార్పిడి పాటిస్తే అధిక దిగుబడులు

**మండల వ్యవసాయ శాఖ అధికారి కొర్ర రమేష్**



లక్ష్మాపూర్ లో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్

**ఉప్పునుంతల, మార్చి 6, ప్రభాతవార్త :** రైతులు పంట మార్పిడి పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు అని, సమగ్ర ఎరువుల యజమాన్యం అంశంపై రైతులకు అవగాహన కల్పించారు. శుక్రవారం మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యజమాన్య సంస్థల భాగంగా పంట మార్పిడి పై, మట్టి నమూనాల పరీక్షలపై, సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు ఎరువులు, కలప మందులు వాడడం వల్ల కలిగే సూక్ష్మజీవులు అధిక సంఖ్యలో అంతరించి పోతాయని వివరించారు. దీనివల్ల మట్టిలో కర్బన పదార్థం గణనీయంగా పడిపోతాయని, రైతులకు సేంద్రీయ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని రైతులకు సూచించారు. ప్రతి సంవత్సరం ఒకే పొలంలో ఒకే రకమైనటువంటి పంట వేయడం వల్ల భూమి యొక్క సారవంతం తగ్గిపోతుందని, రైతులు ప్రతి సంవత్సరం వేసిన పంట కాకుండా పంట మార్పిడి చేయడం వల్ల నేల యొక్క సారాన్ని కొంతవరకు కాపాడుకోవడానికి వీలుంటుంది అన్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ శాఖ అధికారి కొర్ర రమేష్, మండల విస్తీర్ణ అధికారిణి లక్ష్మి ్మరాఘుసంధ్య, గ్రామ సర్పంచ్ భీషం గోపాల్, మాజీ సర్పంచ్ ఏళ్ల రంగారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాల్వ గోవర్ధన్ రెడ్డి, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు బాబు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

### మామిళ్ళపల్లి గ్రామంలో ఘనంగా

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు



ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా ప్రథమ బహుమతి లక్ష రూపాయలు నగదు ప్రోత్సాహం అందజేత

**ఉప్పునుంతల,మార్చి 6 ప్రభాతవార్త :** మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయంలో జరిగిన బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి జరిగిన బహుమతుల ప్రదానంలో విజేతలకు బహుమతులు ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా ప్రధానం చేశారు. ప్రథమ బహుమతిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణాజిల్లా గన్నవరం చెందిన వృషభ రాజుల కైవసం చేసుకొగా రూ. 1 లక్ష రూపాయలు ఉప్పరిపల్లి గ్రామానికి చెందిన బొజ్జ రవీందర్ రెడ్డి,సిఎం ప్రవాసి ప్రజావాణి రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి, ఉప్పరి పల్లి గ్రామ సర్పంచ్ బొజ్జ గీత అమరేందర్ రెడ్డి లు అందజేశారు. ద్వితీయ బహుమతి గద్వాలకు చెందిన వారు కైవసం చేసుకున్నారు. రెండో బహుమతి దాత ఎడ్ల నరేష్ యాదవ్ రూ.80 వేలు అందజేశారు. తృతీయ స్థానం కర్నూల్ సాధించిన జట్టు కు దాత అయ్యవారి పల్లి సర్పంచ్ జిల్లెల జగత్ రెడ్డి చేతుల మీదుగా రూ.60 వేలు అందజేశారు. నాలుగో బహుమతి గోపిరెడ్డి రఘుపతి రెడ్డి ఎండి రికవరీ హాస్పిటల్ బాలాపూర్ హైదరాబాద్ వారిచే రూ.40 వేలు అందజేశారు. ఐదో బహుమతి సాధించిన జట్టు కు దాత పెద్దాపూర్ గ్రామానికి చెందిన గొడుగు యాదయ్య చే రూ.20 వేలు అందజేశారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి జతకు కన్సొలేషన్ బహుమతి ఐదు వేల చొప్పున రూ.15 వేలు మొల్గర గ్రామానికి చెందిన తోటపల్లి మహేష్ అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, ప్రవాసి , ప్రజావాణి రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, మాజీ జడ్పీటీసీ అనంత ప్రతాప్ రెడ్డి, గోపిరెడ్డి రఘుపతి రెడ్డి, సర్పంచులు చింత గాళ్ళ శ్రీనివాసులు, జిల్లెల జగత్ రెడ్డి, మోహన్ గౌడ్, వివిధ గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పలు శుభాకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే



వివాహానికి హాజరైన ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

**ఉప్పునుంతల,మార్చి 6 ప్రభాతవార్త :** అచ్చంపేట పట్టణంలో శుక్రవారం జరిగిన పలు శుభకార్యాలకు టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరయ్యారు. ఎ సి ఆర్ గార్డెన్‌లో మొకురాల నాగయ్యగౌడ్ కూతురు వివాహానికి హాజరై వదువు వరువులను ఆశీర్వదించారు. టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, కొరటికల్ గ్రామానికి చెందిన నాయకులు, బందు మిత్రులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం వద్ద జోరుగా పారిశుద్ధ్య పనులు



కార్యాలయం వద్ద మట్టి పోస్తున్న తహసీల్దార్ అద్దంకి సునీత

**ఉప్పునుంతల, మార్చి 6 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. చెత్తాచెదారం తొలగించి, మట్టితో గోతులు పూడ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అద్దంకి సునీత, మండల రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ బాల్ రాం నాయక్, జిపిఓ లు ఆంజనేయులు, ఉమాదేవి, వెంకటేష్, సతీష్, శంకర్, రెవెన్యూ సిబ్బంది రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మ ఆలయం నూతన కమిటీ

**ఉప్పునుంతల, మార్చి6 ప్రభాతవార్త :** మండలంలోని లత్తిపూర్ శివారులో శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిలోని నల్గొండ జిల్లా డీండి సమీపంలో ఉన్న కట్ట మైసమ్మ ఆలయ నూతన కమిటీ కి నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని దేవాదాయ శాఖ శ్రీనివాసరావు తెలిపారు. కావలసినవారు పది రోజుల్లో దేవాదాయ శాఖ మహబూబ్‌నగర్ జిల్లా కార్యాలయంలో ట్రస్టు బోర్డు గురించి దరఖాస్తు చేసుకోవచ్చుననీ ఆయన పేర్కొన్నారు. నూతనకార్యవర్గానికి అచ్చంపేటఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో దేవాదాయశాఖ (ఎండోమెంట్)ద్వారా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని అని పేర్కొన్నారు.

## ప్రగతి ప్రణాళికలో పాల్గొందాం

**సర్పంచ్ వట్టెం స్వప్న శివకుమార్**




చిన్న వడ్డేమాన్‌లో ప్రగతి ప్రణాళికలో పాల్గొన్న గ్రామ సర్పంచ్, తదితరులు

**చిన్న చింతకుంట, మార్చి 6 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అనే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని చిన్న వడ్డెమాన్ గ్రామ సర్పంచ్ వట్టెం స్వప్న శివకుమార్ కోరారు. శుక్రవారం గ్రామంలో ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజులపాటు నిర్వహించే కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తెలుసుకోవాలని ఆమె సూచించారు. ప్రగతి ప్రణాళికల్లో మొదటి రోజు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామ సచివాలయాన్ని పారిశుద్ధ్య కార్మికులు శుభ్రం చేశారు. కార్యక్రమాలనుఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వినోద్, వార్డు సభ్యులు దేవమ్మ, కల్పన ,చిన్నారి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రశాంత వాతావరణంలో

## పండుగలు జరుపుకోవాలి

**అచ్చంపేట డివిజన్ పోలీస్ అధికారి పల్లె శ్రీనివాసులు**



శాంతి సమావేశంలో మాట్లాడుతున్న అచ్చంపేట పోలీస్ డివిజన్ అధికారి పల్లె శ్రీనివాసులు

**ఉప్పునుంతల, మార్చి 6 ప్రభాతవార్త :** ప్రశాంత వాతావరణంలో రంజాన్, శ్రీరామ నవమి వేడుకలు జరుపుకోవాలని అచ్చంపేట పోలీస్ డివిజన్ అధికారి పల్లె శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం అచ్చంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మైనార్టీలు, హిందూ బంధువులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ రంజాన్ వేడుకలు, శ్రీరామ నవమి పర్వదినాన్ని సోదర భావంతో ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని ఆయన కోరారు. శాంతి సమావేశానికి మైనార్టీ నాయకులు, హిందూ బంధువులు పాల్గొని పోలీసువారి సూచనలు తుచా తప్పకుండా పాటిస్తామని మైనార్టీ నాయకులు, హిందూ బంధువులు తెలిపారు.

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

■ ఎంపీడీవో లక్ష్మీ నరసింహులు



కార్యాలయంలో ఫైల్స్ క్లియరెన్స్ చేస్తున్న అధికారులు

**చిన్నచింతకుంట, మార్చి 6 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు వివిధ శాఖల అధికారులు పాల్గొనాలని ఎంపీడీవో లక్ష్మీ నరసింహులు తెలిపారు. ఈ ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో పరిసరాల పరిశుభ్రత, ఫైల్స్‌క్లియరెన్స్, ఆరోగ్యం, విద్యా పరిరక్షణ, వ్యవసాయం, మహిళా సంక్షేమం, యువత, క్రీడలు, పర్యావరణం, డ్రగ్స్ నివారణ, రహదారి భద్రతలతోపాటు పలు అంశాలపై కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ప్రతిరోజు నిర్వహించే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో సర్పంచులు, ఆయా శాఖల అధికారులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రగతి ప్రణాళికలో భాగంగా కార్యాలయంలోని ఫైల్స్ క్లియరెన్స్, పరిశుభ్రత చేపట్టారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన వేళ



స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థినీ, విద్యార్థులు

**దామరగిద్ద, మార్చి 6 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల కేంద్రంలోని జిపిఎస్ పాఠశాలలో విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా మారి అందరినీ ఆకట్టుకున్నారు. నిజ జీవితంలో ఉపాధ్యాయుల బాధ్యతలు ఎలా ఉంటాయో తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులపాత్ర పోషిస్తూ పలు విషయాలను బోధించారు. మంచి భారత పౌరులుగా ఎదగడం, తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞత భావం కలిగి ఉండడం, పాఠశాల సంస్కృతి మరియు సాంప్రదాయాలను పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తూ మంచి పేరు ప్రతిష్ఠలు తెచ్చుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీతసూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ అధికారుల పాత్రలు కూడా పోషించారు. కలెక్టర్‌గా గాయత్రి, డీఈఓగా ఎల్లప్ప, ఎంపీడీవోగా మంజుల, ఎమ్మార్వోగా శ్రీరామ్, ఎంఈఓగా మహేష్, హెడ్మాస్టర్‌గా ప్రవల్లి, ఉపాధ్యాయులుగా నందిని, శ్రీను, విజయ్, ఐసు, కార్తీక్, రాధిక తదితరులు బోధన ఉపకరణాలను ఉపయోగిస్తూ పాఠాలు బోధించి పాటలు చెప్పి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విజయలక్ష్మి, రాణి, అంబరీష్, కవిత పాల్గొన్నారు.

# సి.వి. రామన్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు



విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

**దేవరకద్ర, మార్చి 6 ప్రభాతవార్త:** దేవరకద్ర మండల కేంద్రంలోని సివి రామన్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయ బృందం జ్యోతి ప్రజ్వలనం చేసి వేడుకలు ప్రారంభించారు. చిన్నారులు విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతి, నృత్య ప్రదర్శనలు, ప్రేక్షకులను అలరించాయి. వివిధ అంశాలపై రూపొందించిన నృత్యాలు, జానపద గీతాలు, దేశభక్తి గీతాలు, కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆకర్షణ నిలిచాయి. ఈ సందర్భంగా సివి రామన్ పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

■ గ్రామ సర్పంచ్ సుజాత ఆనంద్



గ్రామ పంచాయతీ ఆవరణ పరిశుభ్రం చేస్తున్న సర్పంచ్, ఇతర నేతలు

**కోయిలకొండ మార్చి 6, ప్రభాతవార్త:** గ్రామ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని కోయిలకొండ గ్రామ సర్పంచ్ సుజాత ఆనంద్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన కోయిలకొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా గ్రామపంచాయతీ ఆవరణ మొత్తం గ్రామ సర్పంచ్ సుజాత ఆనంద్ తో పాటు, నేతలు కలిసి పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని వీధులన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పరిసరాలను పరి శుభ్రం చేసుకోవాలన్నారు. 99 రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ధనుంజయ్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై విద్యాసాగర్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెరికివీడు సత్యపాల్‌రెడ్డి, వార్డు సభ్యుడు ఏం రామస్వామి, పంచాయతీ కార్యదర్శి రమేష్, రహమాన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మహిళా సాధికారత: సర్పంచు మేడసాని శ్రీలత

**ఉప్పునుంతల, మార్చి 6 ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నే మహిళా సాధికారత సాధించుకున్నామని పెనిమెళ్ళ గ్రామ సర్పంచ్ మెడ సాని శ్రీలత విజేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని పెనిమిళ్ళ గ్రామపంచాయతీ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నే మహిళలకు పెద్ద పీఠ వేసిందని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఎంతో కృతనిశ్చయంతో ఉన్నారని మహిళలను కోటీశ్వరులను చేయాలనే చిత్తశుద్ధి తో ఉన్నారన్నారు. అనంతరం మహిళలు సంఘటితం కావాలని అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలని ఆమె పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడసాని శ్రీలత విజేందర్ రెడ్డి తో పాటు మహిళా వార్డు సభ్యులు, గ్రామ మహిళా సమాఖ్య సభ్యురాండ్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పెనిమిళ్ళలో మాట్లాడుతున్న సర్పంచ్ శ్రీలత విజేందర్ రెడ్డి

# ఐదేండ్లలో అద్భుతంగా తీర్చిదిద్దుతా

- తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- 31వ డివిజన్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం చిత్రంలో మేయర్ మమత, డిప్యూటీ ఎం సురేందర్ రెడ్డి

**మహబూబ్‌నగర్‌బ్యూరో, మార్చి6 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ నగరాన్ని వచ్చే ఐదేళ్లలో అద్భుతంగా తీర్చిదిద్దుతానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్ నగర్ నగరంలోని 31వ డివిజన్ గణేష్‌నగర్‌లో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమం వివరాలను అధికారులకు, ప్రజలకు వివరించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 99 రోజుల పాటు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. మహబూబ్‌నగర్‌లోని నగరపాలక సంస్థ పరిధిలో డివిజన్ లలో నగర అభివృద్ధి పనులకు త్వరలోనే శంకుస్థాపనలు ప్రారంభమవుతాయని తెలిపారు. నగరంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రూ.220 కోట్లను మంజూరు చేశారని తెలిపారు. అలాగే నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు కోసం రూ.603 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. త్వరలో ప్రతి డివిజన్ అభివృద్ధి పనుల కోసం రూ.50 లక్షలు అందించనున్నట్లు వెల్లడించారు. అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను అందజేశారు. గణేష్‌నగర్‌లో నూతనంగా నిర్మించినఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ పట్టణ మేయర్ గుమ్మాల మమత, డిప్యూటీ మేయర్ సురేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులురెడ్డి, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# జీవో 252 తో ఆందోళన వద్దు..

- వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు
- డెస్క్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్‌లు తగ్గిస్తారన్న అపోహ వద్దు
- టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న విరాహత్ అలీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి6 ప్రభాతవార్త:** జీవో 252 లో లోపాలను సవరిస్తున్నారని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ అక్రిడేషన్లు అందజేయాలని టియుడబ్ల్యూ జే (ఐజెయు)రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీఅన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, ఫోటో, వీడియో, డెస్క్ జర్నలిస్టు, ఉర్దూ మీడియా విభాగాల్లో వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ అక్కిడిటేషన్ కార్డు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో 252లో లోపాలు ఉన్న కారణంగానే యూనియన్ తరపున ముందుగానే ప్రభుత్వం, సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లామని ఇప్పటికే కొన్ని సవరణలు చేసినట్లు తెలిపారు. డెస్క్ జర్నలిస్టులకు అక్రిడేషన్ల కేటాయింపులో కోత పెడుతున్నారని అపోహలు ఉండొద్దన్నారు. విషయాన్ని ఇప్పటికే ఐఅండ్‌పిఆర్ కమిషనర్ తో పాటు సంబంధిత శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇటీవల డిస్కు జర్నలిస్టులు చేపట్టిన నిరసన కార్యక్రమాలకుటీయూడబ్ల్యూజే తరఫున 100 మద్దతు ప్రకటించామన్నారు. **జర్నలిస్టుల పక్షపాతి టియుడబ్ల్యూజే :** టియుడబ్ల్యూ జే గత ఆరున్నర దశాబ్దాలకు పైగా జర్నలిస్టుల పక్షపాతిగా వ్యవహరిస్తుందని, ఏ ప్రభుత్వానికి ఏ పార్టీకి కొమ్ముకాయదని విరాహత్ అలీ స్పష్టం చేశారు. మండల విలేకరులకు అక్రెడిటేషన్ కార్డు అందేలా కృషి చేసిన యూనియన్ టీయూబ్ల్యూజె అని గుర్తు చేశారు. రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో యూనియన్ బలోపేతానికి కృషి చేసిన ప్రతి సభ్యుడికిధన్యవాదాలు తెలిపారు. యూనియన్ విషయంలో రాష్ట్ర కార్యదర్శిగాతాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ అక్రెడిటేషన్ విషయంలోనే కాదు, ఆరోగ్యం విషయంలోనూ తమయూనియన్ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో, డెస్క్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో విడివిడిగా రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్‌కు వినతి పత్రాలు అందజేశారు. జీవోలో సవరణలు చేయాలని వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులుఅందేలా చూడాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్రకార్యవర్గ సభ్యుడు కర్ణయ్య, యూనియన్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాటం నాగరాజుగౌడ్, ఎన్.సతీష్ కుమార్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్‌అహ్మద్ పాషా, జిల్లాకోశాధికారి జిల్లెల రఘు పాల్గొన్నారు.

# మైక్రో ఇరిగేషన్ ద్వారా విప్లవాత్మక మార్పులు

- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి



రైతులకు స్ప్రింక్లర్ పైపులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**బిజినేపల్లి, మార్చి 6 ప్రభాతవార్త:** మైక్రో ఇరిగేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యానరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నది అని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల రైతులకు స్ప్రింక్లర్, స్ప్రింక్లర్ పైపులు సబ్సిడీ ద్వారా అందించారు. ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యాన పంటలను సాగుచేస్తున్న రైతులకు పెద్ద ఎత్తున డ్రిప్, స్ప్రింక్లర్లను సబ్సిడీపైఅందిస్తుందన్నారు. ఇందుకోసం కోట్లు ఖర్చుచేసి ఫలితంగా వ్యవసాయ ఖర్చులు తగ్గి అధిక ఉత్పత్తితో అన్నదాతకు అదనపు ఆదాయం లభిస్తున్నది అని వివరించారు. ఉద్యాన పంటలను సాగు చేస్తున్న రైతులకు పెద్ద ఎత్తున డ్రిప్, స్ప్రింక్లర్లను సబ్సిడీపై అందిస్తుందని చెప్పారు. మైక్రో ఇరిగేషన్ ద్వారా నీటి పొదుపుతో పాటు పంటల ఉత్పాదకత నాణ్యత పెరిగి రైతులు ఆదాయం గణనీయంగా మెరుగుపడడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మిద్దె రాములు, వీరేష్, చంద్రగౌడ్ ,అమృత రెడ్డి, మాన్య నాయక్, బంగారి పర్వతాలు, రామ్ చందర్, గోపాల్ నాయక్, వేణు, ముక్తార్, నజీర్, సూరి, మల్లేష్, రాజేష్, విష్ణు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు అండగా ప్రభుత్వం



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**బిజినపల్లి, మార్చి6 ప్రభాతవార్త:** పేదింటి ఆడపడుచులా తల్లిదండ్రులకు ఎంతో అండగా ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు శుక్రవారం చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఆడపిల్లల్ని కన్న తల్లి దండ్రుల ఆర్థిక కష్టాలను తీర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదింటి ఆడపడుచుల కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని గుర్తు చేశారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలకు రూపకల్పన చేసి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అమలు చేస్తు ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మిద్దె రాములు, చంద్రగౌడ్, అమృత్ రెడ్డి ,బంగారి పర్వతాలు, నగేష్, మల్లేష్, రాజేష్, విష్ణు, సూరి, ముక్తార్, నజీర్, గోపాల్ నాయక్, రామచందర్, వేణు, దీప్లా నాయక్ తదితరులున్నారు.

# మహిళల్లో ఉన్న సామర్థ్యాన్ని గుర్తించి ప్రోత్సహించాలి

- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ ఏ.శ్రీదేవి
- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**బిజినేపల్లి, మార్చి 6 ప్రభతవార్త:** మహిళల్లో ఉన్న సామర్థ్యాన్ని గుర్తించి ప్రోత్సహించేందుకు మహిళ దినోత్సవం గొప్ప వేదిక అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ ఏ .శ్రీదేవి అన్నారు. పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఉమెన్స్ ఎంపవర్మెంట్ , జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. 1975 లో ఐక్యరాజ్యసమితి మార్చి 8న అధికారికంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా గుర్తించిందని తెలిపారు. మహిళల్లో ఉన్న సామర్థ్యాన్ని గుర్తించి ప్రోత్సహించేందుకు మహిళ దినోత్సవం ఒక గొప్ప వేదిక అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళల సాధికారత, హక్కుల పెంపుకు ఈ దినోత్సవం తోడ్పడుతుంది అన్నారు. మహిళ దినోత్సవం రోజు పురుషులు, మహిళలు కలిసిలింగ సమానత్వం కోసం పని చేయాలన్నారు. మహిళలకు సమాన అవకాశాలు, హక్కులు కల్పించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశ అనేది కీలక దశ కాబట్టి కష్ట పడి చదివి జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలి అని అన్నారు. ప్రతిఒక్కరు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోని దానికి అనుగుణంగా చదవాలి అని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీ శ్రీరామ్ ఆర్య మాట్లాడుతూ విద్యార్థి దశలో చెడు అలవాట్లకు లోని తమ జీవితాలను నాశనం చేసుకోరాదని అన్నారు. చట్టాలు చాలా కఠినతరమైనవని చట్టాలు మన చుట్టాలు కావని తెలియజేశారు. ఒకవ్యక్తి నుండి గాని సమూహం నుండి కానీ ఏవిధమైన ఇబ్బందులు ఎదురైనా తమ సంస్థను సంప్రదించాలని చట్టపరంగా అన్ని సహాయ సహకారాలు అందుతాయని వివరించారు. కార్యక్రమం అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డా.పి.రాములు ఆధ్వర్యంలో జిల్లా న్యాయసేవ అధికార సంస్థ సెక్రటరీ ఏ.శ్రీదేవి కళాశాల మహిళా అధ్యాప కులను శాలువాలతో పూల మొక్కలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.కె.సుష్మ, డా.నాగరాజు, శివ దొడ్ల, డా.రాధాకుమారి, డా. స్వప్న, ప్రవళిత, స్వప్న, సీనియర్ అసిస్టెంట్ కవిత, డా.నాగలింగం, వెంకటేష్, రమేష్, మనోజ్‌కుమార్, యాదగిరి, ప్రకాష్ బాబు, రాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

ముడా నిధులతో నూతనంగాఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను, హైమాస్ట్ విద్యుత్ దీపాలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం బాగుంటేనే వారు చదువులో కూడా మెరుగైన ఫలితాలు సాధించగలరని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా త్వరలో జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే ఎగ్జామ్ కిట్లు అందజేసి వారికిశుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని, క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు సాధించడంసులభమని ఆయన చెప్పారు. విద్యార్థులపై వారి తల్లిదండ్రులు ఎంతో నమ్మకం ఉంచుకున్నారని, వారి భవిష్యత్తు బాగుండాలని ఎంతో కష్టపడుతున్నారని గుర్తు చేశారు. తల్లిదండ్రులఆశలు నెరవేర్చే విధంగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉన్నత విద్యలో ముందుకు సాగాలని, తద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. విద్యార్థులు చదువులో ప్రతిభ చూపించి ఐఐటీ, ఐటీ, ఎన్ఐటీ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధించేందుకు లక్ష్యంగాపెట్టుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగిన ఉదాహరణలు ఉన్నాయని, కష్టపడి చదివితే ఏ లక్ష్యాన్ని ఐనా సాధించగలరని ఆయన అన్నారు. అంతకుముందు ఎదిర గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి, నూతన గృహ ప్రవేశం చేసిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేదలకు గృహ సదుపాయం కల్పించడం జరుగుతోందని, ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. కొత్తగా ఇళ్లు పొందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యేశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ మేయర్ గుమాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, కార్పొరేటర్ బి.లలిత భానుచందర్, నాయకులు మైత్రి యాదయ్య, హన్మంతు, రాములు బచ్చన్న, శ్రీశైలం, చర్ల శ్రీనివాసులు, చంద్రకాంత్, గ్యాస్ అంజి, ఎల్లయ్య పాల్గొన్నారు. అలాగే గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. శ్రీకాంత్, ఆర్సీఓ శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## 99 రోజుల ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**శ్రీరంగాపూర్, మార్చి6 ప్రభాతవార్త:** 99 రోజులు ప్రజాప్రతి నిధులు అధికారులు ప్రజల మధ్యలో ఉండాలని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అనే వినూత్న కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం పాఠశాల విద్యార్థులు తహసిల్దార్ రాజు, ఎంపీడీవో రవినారాయణ, శ్రీరంగాపూర్ మండలం సర్పంచ్ మద్దిలేటి, శ్రీరంగాపూర్ ఎస్సై హిమబిందు, ఎంపీ ఓ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొని ర్యాలీని నిర్వహించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందుఆయా గ్రామ పంచాయతీల యందు ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు కార్యాలయాల్లో శానిటేషన్ పనులు చేయడం జరిగింది.

## ఉచిత మెడికల్ హెల్త్ క్యాంప్

**నారాయణపేట, మార్చి 6 ప్రభాతవార్త:** నారాయణపేట లయన్స్ క్లబ్ ఆఫ్ వారి ఆధ్వర్యంలో ఉట్కూర్‌లో ఉచిత మెడికల్ హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నారు. ఈ క్యాంప్ మార్చి 8, 2026న ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించబడుతుంది. ఉట్కూర్ గ్రామ పంచాయతీ దగ్గర ఈ కార్యక్రమం జరగనుంది ఈ ఆరోగ్య శిబిరంలో డా. కార్తిక్ గందే ఎంబిబిఎస్ ఎండి, డా. భరత్ కుమార్ బిహెచ్ఎంఎస్, ఫ్యామిలీ ఫిజీషియన్ పాల్గొనిరోగులను పరిశీలిస్తారు. ఈ క్యాంప్‌లో ఉచితంగా డాక్టర్ కన్సల్టేషన్, ఈసీజీ పరీక్షలు, ఆర్‌బిఎస్ షుగర్ పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులు కూడా ఉచితంగా అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఆరోగ్య పరిస్థితిని పరీక్షించుకోవాలని లయన్స్ క్లబ్ ప్రతినిధులు కోరారు. అపాయింట్మెంట్ కోసం8125932205, 7671862088 నంబర్లను సాయి కిరణ్ మెడికల్, ఓల్డ్ బస్ స్టాండ్ వారిని సంప్రదించాలని సూచించారు.

## ప్రజాపాలన పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా మార్నింగ్ వాక్

**దామరగిద్ద, మార్చి 6 ప్రభాతవార్త:** ప్రజాపాలన పారిశుద్ధ్య పది రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం దామరగిద్ద మండల పరిధిలోని మల్రెడ్డిపల్లి గ్రామంలోని 2 మరియు 3వ వార్డుల్లో మార్నింగ్ వాక్ నిర్వహించారు. గ్రామ ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్వేత శివకుమార్, పంచాయతీ కార్యదర్శిజగదీష్, వార్డు సభ్యులు వెంకటేశ్వరమ్మ, మనోహర్, బాలరాజు, రాజుకుమార్, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పీఆర్‌టీయూ టీఎస్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు పేరి వెంకట్ రెడ్డికి సన్మానం

**నారాయణపేట, మార్చి6 ప్రభాతవార్త :** నారాయణపేట తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికై నేడు పదవీ బాధ్యతలు స్వీకరించిన పాలమూరు ముద్దుబిడ్డ, పీఆర్‌టీయూ టీఎస్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు పేరి వెంకట్ రెడ్డిని నారాయణపేట జిల్లా పీఆర్‌టీయూ బృందం హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా జిల్లాలోని ఉపాధ్యాయుల పలు సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. అనంతరం పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్ బిక్షం గౌడ్ ఆధ్వర్యంలో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం, ఆర్జేడీ కార్యాలయంలో పలువురు అధికారులను కలిసి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చర్చించారు. అదేవిధంగా పలువురు ఉపాధ్యాయుల మెడికల్ బిల్లులను సంబంధిత విభాగంలో సమర్పించి, గతంలో పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లుల పురోగతిని కూడా పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా అధ్యక్షులు యాద్గిర్ జనార్దన్ రెడ్డి, నారాయణపేట మండల అధ్యక్షులు ఎం. రఘువీర్, మక్తల్ మండల ప్రధాన కార్యదర్శి జి. బాబు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎం. శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పేట మున్సిపాలిటీలో 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక ప్రారంభం



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజలు

**నారాయణ పేట, మార్చి6 ప్రభాతవార్త :** నారాయణపేట తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నారాయణపేట పురపాలక సంఘ పరిధిలో ప్రారంభించారు. ఈ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ నరసయ్య అధ్యక్షతన నిర్వహించబడింది మున్సిపల్ చైర్‌పర్సన్ శ్వేత సత్య యాదవ్ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మంజుల రాఘవేందర్ రెడ్డి, కౌన్సిలర్ సత్య రాఘు పాల్ పాల్గొన్నారు. అలాగే మాజీ కౌన్సిలర్ చిన్న రఘు కూడా హాజరయ్యారు. బీజేపీ నాయకులు కిరణ్ డైగే, వెంకటప్పలు కార్యక్రమానికి హాజరై మద్దతు తెలిపారు ఈ సందర్భంగా అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 99 రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. పట్టణ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమం పట్టణంలో శుభ్రత కార్యక్రమాలను ప్రారంభించారు.

